## కార్పొరేటర్లు డివిజన్ అధ్యక్షులతో మంత్రి తుమ్మల ముఖాముఖి

3 లో




జాతీయ తెలుగు దినపత్రిక



# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## ఖమ్మం

శుక్రవారం | 4 | ఏప్రిల్, 2025 | పేజీలు 4


# ఆడపిల్ల పుడితే పండుగ చేసుకోవాలి

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**మన ఇంట్లో పుట్టిన ఆడపిల్లలకు మగ పిల్లలతో సమానంగా అవకాశాలు కల్పించాలి**

**కామేపల్లి మండలం కొత్త లింగాలలో ఆడపిల్ల జన్మించిన తల్లిదండ్రుల ఇంటికి వెళ్లి స్వీట్ బాక్స్ అందించి, శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్**

**జిల్లాలో మరో 20 చోట్ల ఆడపిల్లలు పుట్టిన తల్లిదండ్రుల ఇంటికి వెళ్లి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా అధికారులు**

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** అమ్మాయి పుడితే ఇంటిల్లిపాది పండగ చేసుకోవాలనీ, అదృష్టం ఉన్న వాళ్లకు మాత్రమే ఆడపిల్లలు పుడతారని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. ఆడపిల్లలు జన్మించిన తల్లిదండ్రులు భారంగా కాకుండా వరంలా భావించాలని, ఆడపిల్ల పుట్టడం అదృష్టమని తెలుపుతూ గత బుధవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మా పాప - మా ఇంటి మణిదీపం కార్యక్రమాన్ని రూపొందించి ప్రారంభించడం జరిగింది.లి ఇందులో భాగంగా కామేపల్లి మండలం కొత్త లింగాల గ్రామంలోని ఉండేటి అమృత సుధాకర్ దంపతులకు 18 ఫిబ్రవరి, 2025న ఆడపిల్ల పుట్టిన విషయం తెలిసి, ఇంటికి గురువారం నాడు జిల్లా కలెక్టర్ వెళ్లి పాప తల్లిదండ్రులతో పాటు అత్తా, మామలను కలిసి స్వీట్ బాక్స్, ఫ్రూట్స్, సర్టిఫికెట్ అందించి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,లి మన ఇంట్లో పుట్టిన ఆడపిల్లలకు మగ పిల్లలతో సమానంగా విద్య, వ్యాపార, ఆస్తి, అవకాశాలలో భాగం కల్పించాలని అన్నారు. అబ్బాయిలతో సమానంగా ఆడపిల్లలకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని, మంచి విద్య, ఇతర ప్రాంతాలకు వెళ్లి ఏదైనా సాధించేందుకు అవకాశం, ప్రోత్సాహకాలు అందజేయాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. అమ్మాయి ఆశించిన మేరకు చదువుకున్న తర్వాత ఉద్యోగం లేదా వ్యాపారంలో స్థిరపడి సొంత ఆదాయ వనరులు సంపాదించుకున్న తర్వాత మాత్రమే పెళ్ళి గురించి ఆలోచించాలని, ఆడపిల్లల భావాలకు గౌరవం ఇవ్వాలని తెలిపారు. పురుషుల మధ్య వ్యత్యాసం సమాజంలో తొలగించాలని, అమ్మాయి పుడితే అదృష్టంగా భావించాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో ఏ ఇంట్లో ఆడపిల్ల పుట్టినా జిల్లా అధికారులు వెళ్లి తల్లిదండ్రులకు స్వీట్ బాక్స్ ఇచ్చి, మంచి సందేశం అందించాలని, మహాలక్ష్మి ఇంట్లో పుట్టినందుకు - మిగతా 3లో



4 లో

సూర్యాపేట మత్స్య పరిశోధన కేంద్రం జిల్లా అధికారి నాగుల నాయక్కూసుమంచి ఏప్రిల్ 3 ప్రజా జ్యోతి



## మత్స్యకారులు శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోండి

# రైతును రాజు చేయడమే లక్ష్యం..!

**మార్పు కావాలనే ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకున్నారు**

**25లక్షల 65వేల మందికి రుణమాఫీ చేశాం..**

**దేశ చరిత్రలోనే బోనస్ రూ.500 ఇచ్చిన చరిత్ర మనది**

**బీఆర్ఎస్ వరి వేస్తే ఉరి అని చెప్పింది..**

**తెలంగాణ బియ్యాన్ని విదేశాలకు ఎగుమతి చేస్తున్నాం**

**మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**



**కూసుమంచి, ఏప్రిల్ 3 (ప్రజా జ్యోతి) :** దేశ చరిత్రలోనే వరికి క్వింటాకు రూ.500లు బోనస్ ఇచ్చిన, ఇస్తున్న రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. గురువారం నాయకన్ గూడెం గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభ కార్యక్రమానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో బీఆర్ఎస్ పాలనపై విసుగు చెందిన జనం మార్పు కావాలని కోరి ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకున్నారని, ఇందిరమ్మ రాజ్యంలో రైతును రాజును చేయడమే ప్రధాన అజెండాగా పని చేస్తున్నామని అన్నారు. అందులో భాగంగానే రాష్ట్ర వ్యాప్తంగా 25లక్షల 65వేల మంది రైతులకు రెండు లక్షల లోపు రుణమాఫీ చేశామన్నారు. అంతే కాకుండా రైతులకు వరికి గిట్టుబాటు ధర కల్పించడమే కాకుండా క్వింటాకు రూ. 5వందలు బోనస్ అందిస్తున్నామని తెలియజేశారు. గత పాలకులు వరి వేస్తే ఉరే అని అన్నారని, రెండవ పంటగా వరి వేయనీయలేదని గుర్తు చేశారు. ప్రస్తుతం ప్రజాపాలన అధికారంలోకి వచ్చిన తరువాత తెలంగాణ రైతులు పండిస్తున్న వరిధాన్యం విదేశాలకు ఎగుమతి చేస్తున్నామని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నీ ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నామని తెలిపారు. ఇప్పటి వరకు రూ.5400కోట్లు రైతు భరోసా నిధులు అందించామని, రైతులంతా పెట్టుబడి సాయం అందుకున్నారని తెలిపారు. మిగతా రావాల్సిన రైతులు కూడా ఆందోళన చెందనవసరం లేదని, రెచ్చగొట్టే నాయకుల మాటలను నమ్మకుండా విశ్వాసంతో ఉండాలని త్వరలోనే అందరికి అందుతాయని తెలిపారు. మొన్న వానాకాలంలో పండిన వరి పంట గతంలో ఎప్పుడూ పండలేదని 1లక్షా 53వేల టన్నుల ఉత్పత్తి వచ్చిందని తెలిపారు. కొనుగోలు కేంద్రాల ఏర్పాటు ఒకవేళ లేటయినా ధాన్యం దళారులకు అమ్మి మోసపోవద్దని, రైతు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని తెలిపారు. అనంతరం నాయకన్ గూడెం - మిగతా 4లో

## సన్నబియ్యం చేస్తున మండల ఆధ్యక్షులు వాకుడోత్ దీప్లా నాయక్



**రఘునాథపాలెం, (ప్రజా జ్యోతి) :** మంచుకొండ గ్రామంలో రేషన్ షాప్ వద్ద తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మక తీసుకొని పేద ప్రజల ఆకలి తీర్చడానికి పంపిణీ చేస్తున్న సన్న బియ్యం కార్యక్రమం లో పాల్గొన్న రఘునాథ పాలెం మండల అధ్యక్షులు వాంకుడోత్ దీప్లా నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఎన్ని కష్టాల్లో ఉన్న ఎన్నికల మ్యానిఫెస్టోలు లో ఇచ్చిన హామీని నెరవేరుస్తూ సన్నబియ్యం పంపిణీ చేయడం జరిగింది అని తెలియపరిచారు. ఈ పథకం ద్వారా సన్న బియ్యం పొందిన తెలంగాణ పేద ప్రజలందరూ హర్షిస్తున్నారు. ఈ కార్యక్రమంలో మంచుకొండ మాజీ సర్పంచ్ వాంకుడోత్ విజయ దీపక్, మంచుకొండ యాదవ సంఘం సెక్రెటరీ శ్రీనివాసరావు, మంచుకొండ యూత్ అధ్యక్షులు, ఉపేందర్, అధ్యక్షులు మంద ప్రభాకర్, మంచుకొండ రైతు సంఘం అధ్యక్షులు బద్రు, రాందాస్,భూక్య లింగ, రేషన్ డీలర్ మందడపు రామచంద్రయ్య, కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకులు అరవపల్లి తిరుపతమ్మ,భద్రమ్మ, వీరన్న మరియు తదితరులు పాల్గొన్నారు.

## వార్డ్ ఆఫీసర్లకు రెవెన్యూ సెక్షన్‌పై ప్రత్యేక శిక్షణ



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** నగరపాలక సంస్థ కార్యాలయంలో కొత్తగా విధుల్లో చేరిన వార్డ్ ఆఫీసర్లకు ఈరోజు రెవెన్యూ సెక్షన్‌పై అవగాహన కల్పించేలా ప్రత్యేక శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ శిక్షణలో ఇంటి పన్ను వసూలు, నీటి పన్ను వసూలు, ట్రైలేషన్స్ ఇష్యూ వంటి కీలక అంశాలపై వివరంగా అవగాహన కల్పించారు. మున్సిపల్ అధికారులు వార్డ్ ఆఫీసర్లకు రెవెన్యూ సెక్షన్ ఎలా పనిచేస్తుంది అనే అంశంపై వివరించి . వార్డ్ స్థాయిలో రెవెన్యూ సంబంధిత సేవలను సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన విధానాలను, విధులను, సమస్యల పరిష్కార మార్గాలను ఈ శిక్షణలో చర్చించారు. వార్డ్ ఆఫీసర్లు తమ సందేహాలను అధికారులకు వివరించి, అవసరమైన మార్గదర్శకాలు పొందారు. రెవెన్యూ విభాగం సమర్థవంతంగా పని చేయడం ద్వారా నగర అభివృద్ధికి తోడ్పడాలని మున్సిపల్ అధికారులు సూచించారు.

## రాజీవ్ యువ వికాసం స్కీమ్



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ ఐ.బీ.సీ,ఈడబ్ల్యూఎస్ క్రిస్టియన్ మైనారిటీ కులమునకు యువతీ యువకులకు వయసు 21-55 సంవత్సరం ల వారికి ఆర్థిక స్వయం సమృద్ధి సాధించుట కొరకు ఆర్థిక సహాయం కొరకు " రాజీవ్ యువ వికాసం స్కీం" ను తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ఇందుకుగాను ఖమ్మం నగర పాలక సంస్థ కార్యాలయం నందు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయడం జరిగింది దరఖాస్తుదారులు దరఖాస్తు చేసుకోవడం కోసం దరఖాస్తు తోపాటు, పాస్ ఫోటో, ఆధార్ కార్డ్, రేషన్ కార్డ్ ,ఆదాయ ధ్రువీకరణ పత్రం, కుల దృవీకరణ పత్రం ,డ్రైవింగ్ లైసెన్స్ , రాజీవ్ యువ వికాసం స్కీం కి దరఖాస్తు చేసుకోగలరు

# ఎంపీ వద్దిరాజు హెచ్‌సియు భూముల పరిరక్షణకు కృషి

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర విలువైన హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ (హెచ్ సీయు)భూములు అన్యాక్రాంతం కాకుండా, వాటి పరిరక్షణకు తన వంతు కృషి సల్పుతున్నారు. గచ్చిబౌలి వద్ద నెలకొన్న ఈ కేంద్రీయ విశ్వవిద్యాలయానికి ఉన్న భూముల్లో 400 ఎకరాలను వేలం వేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను నిలువరించాల్సిందిగా కేంద్రాన్ని కోరారు.అత్యంత విలువైన ఈ భూములను పరిరక్షించాల్సిన అవసరం గురించి మొన్న రాజ్యసభలో మాట్లాడిన ఎంపీ రవిచంద్ర, నిన్న సహచర ఎంపీలు, బీఆర్ఎస్ నాయకులతో పాటు సంబంధిత శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ను కలిసి వినతిపత్రం అందజేయడం తెలిసిందే.అలాగే, ఎంపీ రవిచంద్ర రాజ్యసభలో గురువారం ప్రశ్నోత్తరాల సమయంలో యూనివర్సిటీ భూముల అంశాన్ని తిరిగి లేవనెత్తారు.ఈ సందర్భంలో కాంగ్రెస్ సభ్యులు అడ్డుకోవాలని చూసినా కూడా ఆయన ఏ మాత్రం వెనుకడు వేయకుండా రాష్ట్ర ప్రభుత్వం అవలంభిస్తున్న తప్పుడు వైఖరిని ఎండగట్టారు.విద్యా,పరిశోధనా, నైపుణ్యాభివృద్ధికి,విద్యార్థుల భవిష్యత్తు అవసరాల కోసం యూనివర్సిటీకి చెందిన విలువైన ఈ భూములు అన్యాక్రాంతం కాకుండా పరిరక్షించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై, మనందరిపై ఉందని ఎంపీ వద్దిరాజు అన్నారు.హెచ్ సీయు క్యాంపస్ లోని ఈ భూముల్లో నీటి వనరులతో పాటు అరుదైన వృక్ష సంపద,పక్షి జాతులు,భారీ రాళ్ల వరుసలు, జింకలు,మన జాతీయ పక్షి అయిన నెమళు ,,తాబేళ్లు, సరీసృపాలు పెద్ద సంఖ్యలో ఉన్నాయని,వాటి మనుగడకు ప్రమాదం వాటిల్లుతున్నదని ఎంపీ రవిచంద్ర ఆవేదన వ్యక్తం చేశారు.చక్కని



జీవవైవిధ్యంతో కూడిన ఇక్కడ నుంచే కాంక్రీట్ జంగల్ గా మారిన పరిసర ప్రాంతాలకు సహజ వాయువు లభిస్తున్నదని తెలిపారు. ఇటువంటి భూముల్ని వేలం వేసేందుకు గాను అందులో ఉన్న భారీ వృక్షాలను రాత్రిపగలు అనే తేడా లేకుండా జేసీబీలు,ప్రొక్లైనర్లతో యధేచ్ఛగా నర్కేస్తున్నారని,వద్దని అడ్డుపడుతున్న విద్యార్థులు,అధ్యాపకులపై పోలీసులు లాఠీఛార్జ్ చేస్తూ భయాందోళన సృష్టిస్తున్నారని ఎంపీ రవిచంద్ర చెప్పారు.ఇందుకు సంబంధించిన ఫోటోలు, వీడియోలను కూడా సభకు సమర్పిస్తానని ఆయన తెలిపారు.కూడా చెట్లను నర్కేస్తు పచ్చదనాన్ని, పర్యావరణాన్ని విధ్వంసం చేసే హక్కు ఎవరికి కూడా లేదని,ఈ భూములను వేలం వేయకుండా, అన్యాక్రాంతం కాకుండా కాపాడాల్సిందిగా ఎంపీ వద్దిరాజు కేంద్ర ప్రభుత్వానికి మరోసారి విజ్ఞప్తి చేశారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభిన ఎమ్మెల్యే రాగమయి

**కల్లూరు, ఏప్రిల్ 3, (ప్రజా జ్యోతి) :** మండల పరిధిలోని పుల్లయ్య బంజర్ గ్రామంలో పుల్లయ్య బంజర్ ఐకెపి డి ఆర్ డి ఏ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే రాగమయి గురువారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు పక్షపాతి అని, రైతు పండించిన ధాన్యానికి కింటాకు కనీస మద్దతు ధర ఏ గ్రేడ్ సన్నరకం క్వింటాకు రూ. 2320/-, కామన్ గ్రేడ్ దొడ్డు రకం క్వింటాకు రూ. 2300/- రూపాయలు ఇస్తుందనీ తెలిపారు.రైతులకు 2 లక్షలు రూపాయలు రుణమాఫీ,పంటకు బోనస్,రైతు భీమా,రైతు బందు లాంటి ఎన్నో పథకాలు రేవంత్ రెడ్డి,రాష్ట్ర మంత్రులు బట్టి,తుమ్మల,పొంగులేటి ఆధ్వర్యంలో అందుతున్నాయన్నారు.తెలంగాణ రాష్ట్ర%శీ% లో రైతులు ఎంతో సంతోషంగా వున్నారని,మంత్రుల సహకారంతో సత్తుపల్లిని మరింత అభివృద్ధి జరిగే విధంగా కృషి చేస్తామని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో రాజేంద్ర గౌడ్ ఎమ్మార్వో పులి సాంబశివుడు,ఎంపీడీవో చంద్రశేఖర్,ఏడి,ఏవో రూప,ఎస్సై హరిత,ఏపిఎం శ్రీనివాసరావు ప్రభుత్వ అధికారులు,కల్లూరు చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి,ఆళ్ళకుంట నరసింహారావు పెద్దబోయిన శ్రీనివాసరావు,కల్లూరు పట్టణం, మండల, పుల్లయ్య బంజర్ గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,ఐకెపి మహిళలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## ఆడపిల్లల రక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

### సత్తుపల్లి మండల ప్రత్యేక పాలన అధికారి సునీల్ రెడ్డి

**సత్తుపల్లి, ఏప్రియల్ 3 (ప్రజా జ్యోతి) :** సమాజంలో ఆడపిల్లల రక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని సత్తుపల్లి ప్రత్యేక పాలన అధికారి టి సునీల్ రెడ్డి అన్నారు. బేటి బచావో బేటి పడావో మా పాప మా ఇంటి మణిద్వీపం కార్యక్రమంలో భాగంగా సత్తుపల్లి జహార్ నగర్ అంగన్వాడి సెంటర్లో గురువారం ఏర్పాటు చేసిన ఆడపిల్ల జన్మోత్సవ వేడుకల లో భాగంగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, నేటి సమాజంలో తల్లిదండ్రులు మగ సంతానం కు ఎక్కువ ప్రాముఖ్యత నిస్తున్నారని సృష్టిలో ఆడ మగ సమానమని పిల్లలు లేకపోతే సృష్టి మనుబడే ప్రశ్నార్థకంగా మిగిలిపో తుందని ఆయన పేర్కొన్నారు, ఆడ పిల్లల తల్లిదండ్రులు పిల్లలను చక్కగా చదివిస్తే ఉద్యోగాలలో స్థిరపడ తారని అందుకు ప్రభుత్వం అన్ని విధాల సహాయ సహకా రాలు అందిస్తుం దని ఆయన తెలిపారు, అనంతరం ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ కనకదుర్గ మాట్లాడుతూ, ఆడపిల్లల సంరక్షణ ఐసిడిఎస్ ముఖ్య ఉద్దేశమని ఆడపిల్లల దృష్టిలో ఉంచుకొని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనేక సంక్షేమ పథకాలు ప్రవే శ పెట్టడంతో పాటు వారి బంగారు భవిష్యత్తుకు తోడ్పాటున అందిస్తుందని ఆమె తెలిపారు. ఆడపిల్లల తల్లిదండ్రులు 18 సంవత్సరాల నిండిన బాలికలకు మాత్రమే వివాహం జరిపించాలని 18 సంవత్సరాల లోపు మైనర్ బాలికలకు వివాహం జరిపిస్తే అది చట్టరీత్యా నేరం అవుతుందని, ఆడపిల్లల తల్లిదండ్రులు ఈ విషయాన్ని గుర్తుంచు కోవాలని ఆమె హెచ్చరించారు, అనంతరం ఆడపిల్లల తల్లిదండ్రులు మామిళ్ల వీరబాబు నరసమ్మ దంపతుల ను అంగన్వాడి సూపర్వైజర్ మహాలక్ష్మి, టీచర్ స్వాతి ఆధ్వర్యంలో ఘనంగా నూతన వస్త్రాలు బహుకరించి సన్మానించారు, ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ శారాదేవి, ఏఎన్ఎం తాయమ్మ, అంగన్వాడి టీచర్స్, స్వప్న, రహమాన్ బేగం, రాధా అరుణ,కమల ,మంగతాయారు, పలువురు అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు స్థానిక అంగన్వాడి గర్భిణీ బాలింతలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.



# కార్పొరేటర్లు డివిజన్ అధ్యక్షులతో ముఖాముఖి

## మంత్రి తుమ్మల నాగేశ్వరావు

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** ఖమ్మం నియోజకవర్గ పరిధిలో ఖమ్మం నగర పాలక సంస్థ 3వటౌన్ డివిజన్ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు ముఖ్యనాయకులతో సమావేశం అయిన స్థానిక ఎమ్మెల్యే వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావుతో పాటు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ గురువారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు ఖమ్మం నియోజకవర్గం పరిధిలోని ఖమ్మం నగర పాలక సంస్థ డివిజన్ కార్పొరేటర్లతో సమావేశమైన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఈ సందర్భంగా తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.... కాంగ్రెస్ పార్టీ ఈ దేశానికి ఎనలేని సేవ అందించిందని ఆ సేవ అభివృద్ధి ఫలాలతోనే ఈనాడు దేశం నడుస్తుందని అది మరిచిన బిజెపి నిరంకుశ పాలనకు చరమగీతం పాడాలని ఏఐసీసీ బృహత్కర కార్యక్రమాన్ని తీసుకొని గ్రామ గ్రామాన, డివిజన్లో ప్రతి బూత్ స్థాయిలో కార్యకర్తలు నాయకులు జాతీయ జెండాను చేత బోని జై బాపు! జై భీమ్!! జై సంవిధాన్!!! యాత్ర పేరుతో పాదయాత్ర చేయాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అందిస్తున్న సంక్షేమ పథకాలను అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ బిజెపి ప్రభుత్వం రాజ్యాంగంపై దాడి అంబేద్కర్ ఆశయాలను నీరుగారుస్తూ మహాత్మా గాంధీ స్ఫూర్తిని దెబ్బతీసే విధంగా పరిపాలన కొనసాగుతుందని కుల మత వర్గం వర్ణం పేరుతో అల్లర్లు సృష్టించి ప్రజల్లో గందరగోళాన్ని సృష్టిస్తున్నారని ఇలాంటివి తిప్పి కొట్టడానికే ఈ యాత్ర ఉద్దేశమని ఈ దేశానికి భావితరాలకు మంచి జరగాలని భవిష్యత్ కు ఎప్పటినుంచో పునాదులు పడాలని అది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ఈ సభ ముఖ్యంగా ముఖ్య కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడినారు. ఇ కార్యక్రమంలో వీరితో పాటు 3 వ టౌన్ ఇంచార్జి, బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షులు యర్రం బాలగంగాధర్ తిలక్,కార్పొరేటర్లు కమర్తపు మురళీ,గజ్జల లక్ష్మీ వెంకన్న, కన్నం వైష్ణవిప్రసన్న, జిల్లా ఐ ఎన్ టి యు సి అద్యక్షులు కొత్తా సీతారాములు,నగర ఓబీసీ సెల్ అద్యక్షులు బాణాల లక్ష్మణ్, మార్కెట్ కమిటి డైరెక్టర్ బోజెడ్ల సత్యనారాయణ, నల్లపు శ్రీనివాస్,సముద్రాల శ్రీనివాస్, జాకీర్ హుస్సేన్, సాదే శంకర్,యాసబోయిన శ్రీశైలం, బెజ్జం గంగాధర్ 3 వ టౌన్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



# లాభదాయక మామిడి పంటను రైతులు సాగు చేయాలి

## జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

### కామేపల్లి మండలం గోవింద్రాల గ్రామంలో మామిడి తోటలో పంటలను పరిశీలించిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** పండ్లలలో లాభదాయక మామిడి పంటను అధికంగా రైతులు సాగు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్, కామేపల్లి మండలం గోవింద్రాల గ్రామంలో బానోత్ లక్ష్మణ్ పండిస్తున్న కార్బోరైహిత మామిడి పంటలను పరిశీలించారు. మామిడితోటలో లక్ష్మణ్, రైతులతో కలిసి కలెక్టర్ ముచ్చటించారు. గతంలో ఏ పంటలు సాగు చేశారు, ఎంత విస్తీర్ణంలో పంట వేశారు, అంతర్ పంటల సాగు ఎమైనా ఉందా, మామిడి పంట సంవత్సరానికి ఎంత దిగుబడి వస్తుంది, నీటి వనరులు ఎలా ఉన్నాయి వంటి వివిధ అంశాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. మామిడి సాగు విధానం పంట అధిక దిగుబడి కి తీసుకుంటున్న చర్యలు మార్కెటింగ్ విధానాన్ని రైతును అడిగి తెలుసుకున్నారు .మామిడి సాగుకు రైతులు ఆసక్తి చూపిందుకు చేపట్టాల్సిన చర్యలు వారికి ప్రభుత్వపరంగా అందించాల్సిన తోడ్పాటు వివరాలు అధికారులతో పాటు రైతును అడిగి తెలుసుకున్నారు. కార్బైడ్ రహిత మామిడి పండ్ల విక్రయం ద్వారా అధిక ఆదాయం పొందుతున్న వివరాలతో పాటు కష్ట నష్టాలను రైతు లక్ష్మణ్ నాయక్ ను అడిగి తెలుసుకున్నారు. లక్ష్మణ్ ని ఆదర్శంగా తీసుకొని నేటి యువ రైతులు



లాభదాయక పంటలపై ఆసక్తి చూపాలన్నారు. గ్రామంలో ఉన్న రెవెన్యూ సమస్యలు వివరాలు తెలుసుకున్న కలెక్టర్ వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలను రైతులు స్వదినియోగం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ పరిశీలనలో జిల్లా కలెక్టర్ వెంటహాడిడబ్ల్యూఓ రాంగోపాల్ రెడ్డి, మండల ప్రత్యేకాధికారి మధుసూదన్, ఏడీఏ వెంకటేశ్వరరావు, తహసీల్దార్ సుధాకర్, ఎంపీడీఓ రవీందర్, ఏఓ తారాదేవి, ఏఈ శ్రీనివాసులు, ఆర్డబ్ల్యూఎస్ జేఈ సతీశ్, ఉద్యాన అధికారి వేణు, శ్రావణి, ఆర్ఎ సక్రు, ఎంపీఓ ప్రభాకర్ రెడ్డి, ఏఈఓ ఉషా, జగదీశ్వర్, సూపర్వైజర్ వెంకటమ్మ, అంగన్వాడీ టీచర్లు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పంట మార్పిడితో అధిక దిగుబడి

**కల్లూరు, ఏప్రిల్ 3 (ప్రజా జ్యోతి) :** ఏకధాటిగా ఒకే రకమైన పంటను వేయడం వల్ల భూసారం తగ్గటమే కాకుండా దిగుబడిలో వ్యత్యాసం వస్తుందని సాధ్యమైనంత వరకు పంట మార్పిడి వ్యవస్థ వల్ల భూసారాన్ని పెంచుకుంటూ వ్యవసాయం చేయాలని అప్పుడే అధిక దిగుబడి వస్తుందని ఎర్రబోయినపల్లి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవంలో ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ దేవి అన్నారు. గురువారం ఎర్రబోయినపల్లి గ్రామ పంచాయితీ నందు డి సి యం యస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏఎంసీ చైర్మన్ భాగం నీరజాదేవి,వ్యవసాయ అధికారిణి రూప సంయుక్తంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు మద్దతు ధర కల్పించాలనే లక్ష్యంతో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.పంటకు కనీస మద్దతు ధర పొందాలంటే ధాన్యాన్ని బాగా ఆరబెట్టి,చెత్త, తాలు,మట్టి పెడ్డలు,రాళ్ళు లేకుండా శుభ్రపరచాలని అన్నారు.తెలంగాణ ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చెల్లింపుల్లో మధ్యవర్తుల ప్రమేయం లేకుండా ఆన్ లైన్ విధానాన్ని తీసుకువచ్చి దేశానికి ఆదర్శంగా నిలిచిందని అన్నారు.ధాన్యాన్ని కొనుగోలు చేసి నేరుగా రైతు బ్యాంక్ ఖాతాలోనికి ధాన్యం డబ్బులు జమచేయబడునని అన్నారు. ధాన్యాన్ని డిసిఎంఎస్ ద్వారానే అమ్మకాలు చేసి గిట్టుబాటు ధర పొందాలని కోరారు.ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ సూపర్వైజర్ నాగరాజు,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆళ్ళకుంట నరసింహారావు,సొసైటీ డైరెక్టర్ దొడ్డపునేని శ్రీనివాసరావు, మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు భాగం ప్రభాకర్ చౌదరి,బత్తుల రాము,పోట్రూ అర్జున్ రావు,మాజీ ఎంపీటీసీ పోట్రూ శ్రీనివాసరావు,వెంకటేశ్వరావు,ఏనుముల రాము యాదవ్,దొడ్డపునేని సుబ్బారావు,కాకర్ల కృష్ణ,ఏగుపాటి రాంబాబు,మునగ అప్పారావు,నల్లగట్ల వసంతరావు రైతులు తదితరులు పాల్గొన్నారు.



# అమ్మాయి పుడితే పండగ చేసుకోవాలి

(మొదటి పేజీ తరువాయి..)



శుభాకాంక్షలు తెలిపాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించామని అన్నారు. అనతరం కొత్త లింగాల అంగన్ వాడి కేంద్రంలో దాతలు డా.జానకిరామయ్య సరోజిని మనమడు అభి ఏర్పాటు చేసిన పవర్ ఇన్వెటర్ ను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ప్రారంభించారు. భవిత కేంద్రంను కలెక్టర్ పరిశీలించారు. జిల్లా వ్యాప్తంగా నేడు నిర్వహించిన ఈ కార్యక్రమంలో భాగంగా కల్లూరులోని చంద్రుపట్ల, మందలపాడు, తల్లాడ, కామేపల్లి మండలం గుంప్రేల గూడెం, కొత్త లింగాల, ఏన్కూరు, ఖమ్మం రూరల్ మండలంలో బారుగూడెం, కొణిజెర్ల, గాంధీ నగర్ కాలనీ, కొత్తూరు, కామమార్బన్ మండలం ఇండస్ట్రీయల్ ఏరియా, చిమ్మపూడి, మధిర మండలంలో దెందుకూరు, మోటమర్రి, కేజీ సిరిపురం, మామునూరు, సత్తుపల్లి మండలం జవహర్ నగర్, లింగాపాలెం-1, తిరుమలాయపాలెం మండలం దమ్మాయిగూడెం జిల్లాచెరువు సింగారెడ్డిపాలెం-2 గ్రామాల్లో జన్మించిన ఆడపిల్లల తల్లిదండ్రుల ఇంటికి వెళ్లి జిల్లా అధికారులు స్వీట్ బాక్స్, సర్టిఫికేట్ అందించి శాలువాతో సత్కరించారు. జిల్లా వ్యాప్తంగా నేడు నిర్వహించిన ఈ కార్యక్రమాల్లో జిల్లా అధికారులు మార్క్ ఫెడ్ జిల్లా మేనేజర్ పి. సునీత, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి డా. బి. పురంధర్, మత్స్యశాఖ సహాయ సంచాలకులు జి. శివప్రసాద్, ఈడి ఎస్సీ కార్పొరేషన్ కే. నవీన్ బాబు, ఉద్యానవన శాఖ జిల్లా అధికారి ఎంవి. మధుసూదన రావు, భూగర్భ, గనుల సహాయ సంచాలకులు ఆర్. సాయినాథ్, బీసీ అభివృద్ధి అధికారి జి. జ్యోతి, జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి ఎన్.విజయలక్ష్మి, జిల్లా సంక్షేమ అధికారి కే.రాం గోపాల్ రెడ్డి, జిల్లా ఉపాధి అధికారి యన్.మాధవి, సిపిఓ ఏ శ్రీనివాస్, జిల్లా విద్యాశాఖ అధికారి బి.కళావతి, సోషల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ కస్తాల సత్యనారాయణ, జిల్లా మార్కెటింగ్ అధికారి ఎం.ఏ. అబ్దుల్ అలీమ్, జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి టి.సునీల్ రెడ్డి, ఐసిడిఎస్ ఏసిడిపిఓ ఉషారాణి, మెప్మ ప్రాజెక్ట్ డైరెక్టర్ పి.మహేందర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ జి. శ్రీలత, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి కె. రవిబాబు, సీడీపీఓలు, ఏసీడీపిఓలు, సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలాయపాలెం నూతన ఎమ్మార్వోని మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ నాయకులు



**తిరుమలాయపాలెం, ఏప్రిల్ 3, (ప్రజా జ్యోతి) :** తిరుమలాయపాలెం నూతన మండల తాహాసిల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన జి సుదీర్ ని గురువారం నాడు జిల్లా కాంగ్రెస్ నాయకులు తహసిల్దార్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి, పుష్పగుచ్చాలు అందించి అభినందనలు తెలిపారు. విధి నిర్వహణలో సకాలంలో అందరికీ తారతమ్య భేదాలు లేకుండా పనులు జరిగేలా శ్రద్ధ వహించాలని ఆయనను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు మందడి ఇజ్రాయిల్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పోట్ల కిరణ్ కుమార్, మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు భాజ సత్యనారాయణ, జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు లాజరు, కాంగ్రెస్ నాయకులు చిప్పరపల్లి వెంకన్న, నాగేందర్, కొంపెల్లి జగన్నాథం, భూక్య సిమ్లా, సుంచు మధు, తదితరులు పాల్గొన్నారు.

## రైతును రాజును చేయడమే లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి..)



గ్రామంలో నూతనంగా నిర్మించిన గంగమ్మ తల్లి ఆలయాన్ని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సందర్శించారు. ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ నిర్వాహకులు ఈ సందర్భంగా మంత్రి పొంగులేటిని ఆలయ మర్యాదలతో ఘనంగా సత్కరించారు. ఆలయ అభివృద్ధికి రూ. 50వేలను విరాళంగా అందించారు. అనంతరం ఇటీవల మృతి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముదిరెడ్డి గోపాల్ రెడ్డి కుటుంబాన్ని మంత్రి పొంగులేటి పరామర్శించి ఓదార్చారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు, గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## మానసిక వికలాంగురాలిపై అత్యాచారానికి పాల్పడిన వ్యక్తి అరెస్ట్

**తిరుమలాయపాలెం, ఏప్రిల్ 3, ప్రజా జ్యోతి :** తిరుమలాయపాలెం మండలం సుబ్లేడు గ్రామంలో అమానీయమైన సంఘటన చోటు చేసు కుంది. అదే గ్రామానికి చెందిన కామళ్ల వీరయ్య తండ్రి పేరు చంద్ర య్య, 54 సంవత్సరాల వయస్సు గల ముద్దాయి, అదే గ్రామానికి చెంది న మానసిక, శారీరక వికలాంగురాలిని పెళ్లి చేసుకుంటానని నమ్మించి పలుమార్లు అత్యాచారం చేయడం వలన బాధితురాలు గర్భం దాల్చ డంతో అతనిని నిలదీయగా, ఇట్టి విషయం బయట ఎవరికైనా చెబితే చంపుతానని బెదిరించడంతో బాధితురాలి తల్లి పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి, అట్టి కేసులోని ముద్దాయిని ఈరోజు అరెస్టు చేసి రిమాండ్ నిమిత్తం కోర్టుకు హాజరు పరిచారు.

## నిరంతర విద్యుత్ సరఫరా అందించేందుకు కట్టుదిట్టమైన చర్యలు

### రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి

### రోడ్డు నిర్మాణ పనులను వర్షాకాలంలోపు పూర్తి చేయాలి

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** నిరంతర విద్యుత్ సరఫరా అందించేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. గురువారం మంత్రి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో కలిసి ఖమ్మం రూరల్ మండలంలో పర్యటించారు. మద్దులపల్లిలో మద్దులపల్లి నుండి తల్లంపాడు - తెల్దారుపల్లి జెడ్పీ రోడ్డు వరకు సి.ఆర్.ఆర్. నిధులు ఒక కోటి 80 లక్షలతో నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు, వరంగల్ క్రాస్ రోడ్డులో తరుణి హాట్ నందు 2 కోట్లతో ఏర్పాటు చేయనున్న 33/11 కెవి విద్యుత్ ఉప కేంద్రం పనులకు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, ప్రజా ప్రతినిధులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ నిరంతర విద్యుత్ సరఫరా అన్ని రంగాలకు అందించేందుకు ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా అవసరమైన ప్రాంతాలలో సబ్ స్టేషన్ లను అభివృద్ధి చేస్తుందని, ఇందులో భాగంగా ఖమ్మం రూరల్ ప్రాంతంలో పవర్ ఇబ్బందులు తొలగించేందుకు సబ్ స్టేషన్ నిర్మాణం చేపట్టామని అన్నారు. పేదల అవసరాలు తీర్చేందుకు ప్రభుత్వం నిబద్ధతతో పని చేస్తుందని, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేక పోయినా ఎక్కడా వెనకడుగు వేయకుండా చిత్తశుద్ధితో పని చేస్తున్నామని అన్నారు. గడిచిన 15 నెలలో అన్ని శాఖలలో ప్రక్షాళన



చేసి సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను సమాంతరంగా అందిస్తున్నామని అన్నారు. చేపట్టిన రోడ్డు నిర్మాణ పనులను వర్షాకాలంలోగా పూర్తి చేయాలని అన్నారు. అనంతరం ఖమ్మం రూరల్ మండలం గూడూరుపాడు గ్రామంలో గూడూరు పాడు నుండి గోళ్లపాడు - ఊటవాగు తండ రోడ్డు వరకు 2 కోట్ల 97 లక్షలతో నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, విద్యుత్ శాఖ చీఫ్ ఇంజనీర్ రాజు చౌహాన్, ఆపరేషన్ సర్కిల్ ఎస్.ఈ.- ఈ. శ్రీనివాస చారి, మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ బి.హరినాథ్ బాబు, ఆర్డీఓ నరసింహా రావు, తహసీల్దార్ రామ్ ప్రసాద్, డి.ఈ. సి.హెచ్. నాగేశ్వర్ రావు, డి.ఈ. హీరాలాల్, మండల వ్యవసాయ అధికారి, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## హెచ్ సియూ భూముల వేలంను ఆపాలి

**కూసుమంచి, ఏప్రిల్ 3 (ప్రజా జ్యోతి):** హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయ భూముల వేలం పాటను తక్షణమే ఆపాలని ప్రశ్నించిన విద్యార్థులు, సిపిఐ(ఎం) నాయకుల పైన పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మల్లెల సన్మత రావు డిమాండు చేశారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన 400 ఎకరాల్లో ఉన్న భూమిని వేలం వెయోద్దంటూ నిరసన తెలిపిన విద్యార్థులపై సిపిఎం నాయకులు పై, వివిధ ప్రజాసంఘాల నాయకుల పై అక్రమంగా పెట్టిన కేసులను ఎత్తివేయాలని గురువారం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలోని 400 ఎకరాల్లో ఉన్న ఆకుపచ్చని అడవులను తొలగించవద్దంటూ నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థులపై సిపిఐ(ఎం) నాయకులపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని, గచ్చిబౌలిలోనే 400 ఎకరాల యూనివర్సిటీకి సంబంధించిన భూముల్లో ఆకుపచ్చని అడవులతో పాటు పెద్ద చెరువులు, అనేక రకాల జంతువులు, పక్షులు, అనేక ఔషధ మొక్కల జాతులు ఉన్నాయి. యూనివర్సిటీ భూములను కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పితే 400 ఎకరాల్లో ఉన్న అడవి హైదరాబాద్ కు గుండెకాయ లాగా ఉంది .ఆక్సిజన్ అందిస్తున్న ప్రాంతాన్ని నరికితే హైదరాబాద్ మొత్తం తీవ్రమైన



ఉష్ణోగ్రతలతో సతమతం అవుతుంది దీంతో హైదరాబాదులో భారీ మార్పులు సంభవిస్తాయని హెచ్చరించారు. ఇప్పటికైనా ప్రైవేటు వేలం పాటను తక్షణమే ఆపి విశ్వవిద్యాలయానికి భువిని అప్పగించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం డివిజన్ కమిటీ సభ్యులు శీలం గురుమూర్తి, బిక్కసాని గంగాధర్, మండల కమిటీ సభ్యులు చిట్టూరి వెంకటేశ్వర్లు, కర్ణబాబు, గోపే వెంకన్న, పి. ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యకారులు శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోండి

### సూర్యాపేట మత్స్య పరిశోధన కేంద్రం జిల్లా అధికారి నాగుల నాయక్

**కూసుమంచి, ఏప్రిల్ 3 (ప్రజా జ్యోతి) :** మత్స్య పరిశోధన స్థానం, పాలేరు, పి.వి నరసింహారావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయము హైదరాబాదు వారి ఆధ్వర్యంలో, మత్స్య శాఖ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాదు వారి సహకారంతో, భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి, న్యూఢిల్లీ వారి ఆర్థిక సహకారంతో, ఖమ్మం జిల్లా, తెలంగాణ ఎస్టి (షెడ్యూల్ ట్రైబ్) మత్స్య కారులకు జరుగుతున్న జలాశయాలలో మత్స్య అభివృద్ధి: యాజమాన్య పద్ధతులు “ అను అంశంపై 3 రోజుల నైపుణ్యాభివృద్ధి శిక్షణా కార్యక్రమం (3వ బ్యాచ్) 1వ రోజు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బి. నాగులు నాయక్ జిల్లా మత్స్య అధికారి, సూర్యాపేట జిల్లా మాట్లాడుతూ మత్స్య పరిశోధన స్థానం వారు కల్పిస్తున్న



“జలాశయాలలో మత్స్య అభివృద్ధి - యాజమాన్య పద్ధతులు అను ఈ శిక్షణ కార్యక్రమము గురించి మాట్లాడుతూ జలాశయాలు మత్స్యకారులకు జీవనాడుల లాంటివి అని వాటిని సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్క మత్స్యకారుల మీద ఉందని, అందుకు ఈ మత్స్య పరిశోధన స్థానం వారు కల్పిస్తున్న ఈ శిక్షణ కార్యక్రమము ఎంతో చక్కగా ఉపయోగపడుతుందని అందువల్ల మీరందరూ ఈ శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగపరుచుకుని భవిష్యత్తులో మన తెలంగాణ రాష్ట్రాన్ని ఆక్వా హబ్ కేంద్రంగా తీర్చిదిద్దడంలో సహకరించగలరని తెలిపారు.డాక్టర్ ఎం. శ్యామ్ ప్రసాద్, సీనియర్ శాస్త్రవేత్త మరియు హెడ్ గారు మాట్లాడుతూ జలాశయాలలో మత్స్య అభివృద్ధి: యాజమాన్య పద్ధతులు అను అంశంపై జరుగుతున్న ఈ శిక్షణ కార్యక్రమాన్ని మన తెలంగాణ మత్స్యకారులందరూ తప్పనిసరిగా సద్వినియోగపరచుకోవాలని, అందుకు మా వంతు సహాయ సహకారాలు మీకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాయని తెలిపారు. అదేవిధంగా బి. రవీందర్ మత్స్య శాస్త్రవేత్త మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో భారతదేశంలో చేపల ఉత్పత్తి యొక్క ప్రస్తుత స్థితిగతుల గురించి తెలంగాణ మత్స్యకారులకు సంక్షిప్తంగా వివరించారు. అదేవిధంగా క్షేత్రస్థాయిలో పౌల్ట్రీ కం ఫిష్ కల్చర్, ఆక్వాపోనిక్స్ కల్చర్ సిస్టం, మరియు బయోఫ్లాక్ టెక్నాలజీల గురించి మత్స్యకారులకు క్లుప్తంగా వివరించారు. తాటికొండ భార్గవి యంగ్ ప్రొఫెషనల్, మత్స్య పరిశోధన స్థానం పాలేరు జలాశయాలలో నీటి నాణ్యత ప్రమాణాలు అను అంశంపై మాట్లాడుతూ చేపల పెంపకంలో నీటి నాణ్యత ప్రమాణాలు అతి ముఖ్యమైన భూమికను పోషిస్తాయని కాబట్టి ఆ నీటి నాణ్యత ప్రమాణాలను తగు జాగ్రత్తగా మెయింటైన్ చేయాలని మత్స్యకారులకు సూచనలు చేశారు. జి . శ్రీనివాసరావు, బ్లాక్ టెక్నాలజీ మేనేజర్, ఆత్మ, అశ్వరావుపేట డివిజన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గారు మాట్లాడుతూ జలాశయాలలో చేపల పెంపకం చేపట్టాలంటే చేప పిల్లల ఎంపిక అనేది అతి ముఖ్యమైన అంశమని తెలుపుతూ మన జలాశయాలలో విడుదల చేయడానికి కావలసిన చేప పిల్లలు అన్ని ఒకే రంగు, ఒకే సైజు కలిగి చాలా చురుకుగా ఉండాలని తెలిపారు. అదేవిధంగా జలాశయాలలో మత్స్యకారులు మంచి దిగుబడి సాధించాలంటే ఫింగర్ లింగ్ సైజు చేప పిల్లలు వేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా నుంచి మత్స్యకారులు 25 మంది పాల్గొన్నారు.